కాలమ్ దాటని కథ


# మరి రేపు!!

నిన్న

"నాన్నా! నా క్లాస్‌మేట్ సూరిగాడ్ని మాస్టారు తెలుగు పుస్తకం తేలేదని కొట్టారు. పాపం వాళ్ళ నాన్న దగ్గర కూడా డబ్బులు లేవట. నా పుస్తకం వాడికిచ్చేస్తా- నాకు వేరేది కొనిస్తావూ" పెదవుల్లోంచి కాక గుండెల్లోంచి ఒచ్చిన ముద్దులొలికే మాటలతో అన్నాడు ఆరేళ్ళ విశ్వం తండ్రితో.

పార్వతీశంగారు కొడుకుని ఒళ్ళోకి లాక్కుని ముద్దెట్టుకుని మురిసిపోయారు. కళ్ళు చెమర్చగా "నేను గర్వపడుతున్నాను బాబూ నిన్ను చూసి. సూరిగాడికి నేనే కొత్త పుస్తకం కొనిస్తాగా" అన్నారాయన. ఆయన మొదటి వాక్యం అర్థం కాలేదు విశ్వానికి, కానీ రెండోది అర్థమయి ఉప్పొంగి ఒళ్ళో ఒరిగిపోయాడు.

* * *



నేడు

'నీ ఫ్రాక్ బావుంది' అంది ఐదేళ్ళ శిరీష ఆరేళ్ళ మంజులతో.

'నా దగ్గర ఇంకోటుందిగా. మరి మమ్మీనడిగి అది నీకిస్తాను వుండు' అంటూ వంటింట్లోకి కుందేల్లా పరుగెత్తుకెళ్ళింది మంజుల.

'మమ్మీ మరేమో మన 'శిరూ'కి ఈ 'ఫ్రాక్' కావాలిట. నాకు రెండు కొన్నావ్‌గా రెండోది శిరూకియ్యవూ... ఊ...' అంటూ తల్లి కొంగు పుచ్చుకుంది.

'కుక్కర్' మీద విజిల్ పెట్టి, కొంగు బొడ్లో దోపుకుని కూతురు చెవి పుచ్చుకుంది వనజ.

'చంపేస్తాను. నీకు కొన్నవన్నీ దానికిచ్చేస్తానంటావ్. రేపట్నుంచి అసలు దాంతో ఆడుకోనే వద్దు' అరిచినంత పని చేసింది వనజ. అప్పుడే అక్కడికి వచ్చిన భర్తతో అంది. 'చూడండి మీ కూతుర్ని పోనీగదా అదుకుంటారు అనుకుంటే మీ తమ్ముడి కూతుర్ని నెత్తినెక్కించుకుంటోంది. అసలు వాళ్ళనీ కాలనీలోంచి వెళ్ళిపొమ్మనండి. వెధవ పంత' వినుకుంటూ మొగుడికి దురూపదేశం చేస్తున్న ఆధునిక ఆదర్శమాతని చూస్తూ బిత్తరపోయింది చిన్నారి మంజుల.

—తనికెళ్ళ శంకర్

లేశమూ లేకుండా.

నేను తల ఊపి ఊరుకున్నాను.

* * *

ఓ రోజు సాయంకాలం అయిదు గంటలకే ఉరమని పిడుగులా వచ్చి పడ్డాడు. మనిషి చాలా వ్యాకుల చిత్తుడై ఉన్నట్టు ముఖం చూస్తే తెలుస్తూంది.

నేనూ అప్పుడే వచ్చాను. ఆయన వాలకం చూసి విషయం కొంత గ్రహించినా, మామూలుగానే సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టేను.

"ఛీ ఛీ ఛీ! దేశం తగలడిపోతున్నదంటే తగలడి పోదూ మరి? చిన్నా పెద్దా అంతరం లేకపోయాక ఎందుకూ ఆ చదువు?" అని కూర్చుంటూనే గింజుకున్నాడు.

నేనూ ప్రశ్నార్థకపు మొహంతో ఆయన కెదురుగా కూర్చున్నాను.

"నిజమే! పెద్దవాళ్ళం అన్నాక అంతో ఇంతో చాదస్తమూ ఉంటుంది. తాపత్రయమూ ఉంటుంది. నా బొందో అని ఊళ్ళోవాళ్ళ కోసం రెక్కలు ముక్కలు చేసుకోవడమూ ఉంటుంది. అయితే? మీరు లేరూ? కుర్రవాళ్ళే! మరి నా మాటలు మీకు విషంలా తోస్తున్నాయా? తోస్తే ఇన్నాళ్ళు నన్ను మీ ఇంటికి రానిద్దురా? మేం పాతకాలపు మనుషులమట! మావన్నీ పాతకాలం భావాలట! అసలు ఈ కాలానికి పనికిరాముట మేమూ, మా సలహాలూనూ!"

కోపంతో రొప్పుతున్నారు విశ్వేశ్వరంగారు.

నాకు కొంచెం జాలి వేసింది. అయినా తప్పదు.

"ఇంతకీ ఏమన్నాడు పెళ్ళిమాట?" అన్నాను దాదాపు ముభావంగా.

"ఏమంటాడు? అదృష్టం అందలాలెక్కిస్తే బుద్ధి బురదలోకి లాగిందని వినలేదూ మీరు? ఆఫీసు పనిలోనూ అంతేనట! అందరూ అదే మాట! తన బుద్ధికి ఎంత తోస్తే అంత చెయ్యడమే తప్ప పెద్దవాళ్ళని మంచీ చెడ్డా అడగడమూ, తెలుసుకోవడమూ లేదట! ఒకడు చెపితే చచ్చినా వినిపించుకోడట! పెద్దవాళ్ళంటే గౌరవం, మన్నన అస్సలు లేదుట. ఇంకా కుర్రాడు, వృద్ధిలోకి రావలసినవాడు—అప్పుడు వాడికి అంత అహంకారం చూడండి! నక్క పుట్టి మూడు ఆదివారాలు కాలేదు, పైగా అవినీతి, లంచగొండితనం ఉండకూడదని లెక్చర్లట! అసలు కలెక్టరుగారికే తలనొప్పిగా తయారయ్యాట్ట! ఏదో ఓరోజు ఉద్యోగం చెప్పేస్తాడ్లే! ఏ శంకరగిరి మాన్యాలకో, ఇంకో ఏజెన్సీ ఏరియాకో పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్ ఇస్తే అప్పటికి కదుతుంది సంకటం..."

"అది కాదండీ! ఈ పద్ధతులూ అలవాట్లూ అనీ ఆఫీసుల్లో ఏ నాటి నుంచో పాతుకుపోయి వున్నాయికదా, ఇవాళ నువ్వొచ్చి వాటిని తీసిపారేస్తానంటే ఏ తరం అవుతుందా? ఏదో నీ పని నువ్వు చూసుకోకుండా అందర్నీ విమర్శించడమూ, అందరి నోటి ముందు కూడు పడగొట్టడమూ ఎందుకు? అప్పటికి గాని నీకు మెచ్చి మేకతోలు కప్పరు కాబోలు! నిన్న లేదు మొన్న ఉద్యోగంలో ప్రవేశించిన పత్రకాయని కదా, మున్నయ్యేసి ఏళ్ళూ, పాతికేసి ఏళ్ళూ సర్వీసులు చేసి తలలు పండిపోయినవాళ్ళని విమర్శిస్తావా నువ్వు? పెద్ద నరుగులూ పెద్ద కుండలకి ఎసర్లూనా?" ఆ అనేదేదో నన్నే అంటున్నట్టు నా మీద ఎగురుతున్నాడు విశ్వేశ్వరంగారు. ఇంతకీ అతని ముందు నోరు విప్పేడో, నోట్లోనే గొణుక్కుని ఇక్కడ నా దగ్గర వల్లిస్తున్నాడో!

"కుర్రాడు కదా ఇంకా! ఆదర్శాలూ అనీ ఉంటాయి" సముదాయించబోయాను.

"మంచిదేనండీ ఆదర్శాలు ఉండడం! లంచాలు పుచ్చుకోకూడదని, కట్నాలు పుచ్చుకోకూడదని- అన్నీ మంచి మాటలే. కాదనను. కాని కొంచెం పట్టూ విడుపూ ఉండొద్దూ? ముందూ వెనకా చూసుకోవద్దూ? ఒకటే మూర్ఖత్వమా?"

"అయితే పెద్దవాళ్ళు, మీ మాట కూడా ఖాతరు చెయ్యలేదన్నమాట" అన్నాను నేను.

"వాడికా బుద్ధే వుంటే ఇకనేం? 'ఒరేయ్, ఇవాళ నీ పొజిషను చూసి విర్రవీగిపోతున్నావు, దీనికి కారకులెవరో గుర్తుందా? నిన్ను ఐ.ఎ.ఎస్.కి ప్రోత్సహించి పంపింది నేనని గుర్తుందా?" అనడిగితే ఏమన్నాడో తెలుసునాండీ? వాళ్ళ నందమంది ప్రోత్సహించారుట, వాళ్ళలో నేనొకణ్ణట. అలాగే మరో నందమంది వద్దన్నారట. వాడు ఎవరి మాటా వినకుండా తనకి నచ్చిన పని తను చేశాట్ట! అంటే ఏమన్న మాట? ఇక్కడ నీ పెద్దరికమేమీ లేదు, దయ చెయ్యమనేకదూ అర్థం?" కోపంతో బుసలు కొడుతున్నారు విశ్వేశ్వరంగారు.

"ఇంతకీ ఈ సంబంధం ఎందుకు చేసుకోడట?"

"ఆయన గారికి కట్నం ఇచ్చే సంబంధం వద్దుట. కట్నం లేకుండా ఆదర్శ వివాహం చేసుకుంటాట్ట!"

"మరీ మంచిది. మీకు డబ్బు ఖర్చు తగ్గింది" అన్నాను నేను.

"ఇంత జరిగాక ఇంకా ఈ బుర్ర తిరుగుడు సంబంధం ఎందుకండీ మనకి! ఆ సంస్థై యాభై వేలూ పెడితే ఈ మాత్రం సంబంధమరోటి దొరక్కపోదు. లోకం గొడ్డుపోయిందా? ఏదో పెద్ద ఉద్యోగంలో ప్రవేశించాడని ఆశ పడ్డాం గాని, ఇంత స్వతంత్ర భావాలైతే మన పిల్లకి ముద్దూ ముచ్చటా ఏం జరుగుతుందీ? అసలు ఆదర్శమని చెప్పి ఏ కులం లేనిదాన్ని పెళ్ళాడతాడో! మన సంబంధం వాడికి ఎందుకు నచ్చుతుందీ?" అన్నారాయన.

ఇంకా అనేక విధాలుగా ఈ సంబంధం తప్పిపోవడమే మంచిదని ఊహించి, వాదించి, తమ నచ్చచెప్పుకుని, నాకు నచ్చచెప్పి, గ్లాసుడు నిమ్మరసం తాగి చల్లబడి వెళ్ళేరు విశ్వేశ్వరంగారు.

అంతసేపూ నేను శ్రోతగానే ఉన్నానుగాని, ఆయనకేమీ చెప్పలేదు—మా ఊరి డిప్యూటీ కలెక్టరు శ్రీనివాసరావుకీ, నాకూ పరిచయం పెరిగిందనీ, టెన్నిస్ బంతులెత్తుతూనో, బ్రిడ్జి కార్డులు వేస్తూనో మేం అనేక విషయాలు మాట్లాడుకుంటామనీ, స్నేహ ధర్మాన్ననుసరించి నేనే అతనికి ఈ సంబంధం విషయమై ఉద్బోధించేనని-ఏమీ చెప్పలేదు.

నాకెందుకూ? కాగల కార్యం గంధర్వులే తీరుస్తారు!